

బక్కరవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 139 పేజీలు: 4 ఎడిటర్ : బక్కరవీందర్ ప్రచురణ: హైదరాబాద్ సోమవారం 23 -12-2024 వెల: 5/రూ -


## దరఖాస్తుల జోరు.. పరీక్షకు రారు!

- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అభ్యర్థుల విచిత్ర వైఖరి
- ఉద్యోగ ప్రకటనల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపులు
- నోటిఫికేషన్ వెలువడగానే ఉత్సాహంగా దరఖాస్తులు
- వందల్లో ఉద్యోగాలు.. లక్షల్లో దరఖాస్తులతో తీవ్ర పోటీ
- దీనితో అర్హత పరీక్షలకు పెద్ద సంఖ్యలో గైర్హాజరవుతున్న అభ్యర్థులు
- గతేడాది జరిగిన గ్రూప్-4 పరీక్షలకు హాజరు 80.20 శాతం
- ఈ ఏడాది జరిగిన గ్రూప్-2 పరీక్షలకు హాజరైంది 45 శాతమే..
- ఇతర పరీక్షల విషయంలోనూ ఇదే పరిస్థితి

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడగానే దరఖాస్తులు పోటెత్తుతున్నాయి. వందల్లో పోస్టులు ఉంటే లక్షల మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. కానీ పెద్ద సంఖ్యలో అర్హత పరీక్షలకు


2లో





## ఈసీ సమగ్రతను దెబ్బతీసే కుట్ర

**సీసీటీవీ ఫుటేజ్, వీడియోలు ఇవ్వొద్దనడంపై ఖర్గే ఆగ్రహం**



న్యూఢిల్లీ, : కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) సమగ్రతను మోదీ ప్రభు త్వం నాశనం చేస్తోందని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. ఎన్నికల నిర్వహణకు సంబం?ధించిన ఎలక్ట్రానిక్ సమాచారమైన సీసీటీవీ ఫుటేజీ, అభ్యర్థుల వీడియో రికార్డులను ప్రజల తనిఖీ నిమిత్తం ఇవ్వాల్సిన పనిలేదంటూ కేంద్ర న్యాయశాఖ నిబంధనలను సవరించడాన్ని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. 'తొలుత ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్ నుంచి వారు భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలున్నా.. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా అడ్డుకున్నారు. క్వాసీ-జ్యుడీషియల్ సంస్థ అయిన ఈసీ.. స్వతంత్రంగా వ్యవహరించడం లేదనడానికి ఇది మరో రుజువు' అని ఖర్గే పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు.



## శ్రీశైలంలో పూడిక నష్టం 102.11 టీఎంసీలు

- జలాశయంలో పేరుకుపోతున్న మట్టి
- సీడబ్ల్యూసీ నివేదిక వెల్లడి
- జలాశయం నిర్మాణం పూర్తయ్యాక 1976లో తొలిసారిగా నీటినిల్వ
- అప్పట్లో గరిష్ట నీటినిల్వ సామర్థ్యం 308.06 టీఎంసీలుగా నిర్ధారణ
- తాజా సర్వేలో 205.95 టీఎంసీలకు తగ్గిన నీటినిల్వ సామర్థ్యం


2లో


# కువైత్‌తో భారత్‌కు చారిత్రక సంబంధాలు

- 1961 వరకూ భారత కరెన్సీ చలామణి
- వివిధ రంగాల్లో 10 లక్షల మంది భారతీయులు
- కువైత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఇంటర్వ్యూ
- మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం

గల్ఫ్ దేశం కువైత్‌తో భారతదేశానికి చారిత్రక సంబంధాలున్నాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఫైలకా ద్వీపంతో ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన వ్యాపార సంబంధాల గురించి చరిత్ర వివరిస్తోందని.. 1961 వరకు కూడా కువైత్‌లో భారత కరెన్సీ చట్టబద్ధంగా చలామణిలో ఉండేదని గుర్తుచేశారు. ఇది ఇరు దేశాల మధ్య సమైక్యతకు నిదర్శనం కాగా.. ఇప్పుడు కూడా కువైత్‌కు భారతదేశం సహజ వాణిజ్య భాగస్వామిగా ఉందన్నారు. ఇరుదేశాల మైత్రీబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు సాంకేతికత మొదలు రక్షణ దాకా.. ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారం కువైత్ చేరుకున్న ప్రధాని మోదీ,


మిగతా 2వ పేజీలో...









# నిర్లక్ష్యానికి సాక్ష్యాలివిగో..!

- అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రానివ్వొద్దని ఆదేశిస్తూ
- సీఐ లేఖ.. అయినా పట్టించుకోని యాజమాన్యం
- మహిళ చనిపోయిందన్నా స్పందించని అర్జున్
- డీసీపీ వచ్చిన తర్వాత బయటకొచ్చారు
- సంధ్య థియేటర్ ఘటనపై ప్రజెంటేషన్ ఇచ్చిన
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

హైదరాబాద్: పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సంద ర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, మహిళ మృతిపై ఎవరి వాదనలు వారు చెబుతున్నారు. థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందిందని, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, థియేటర్ నుంచి వెళ్లిపోవాలని స్వయంగా పోలీసు ఉన్నతాధికారులు వెళ్లి అల్లు అర్జున్‌కి చెప్పినా ఆయన అక్కడి నుంచి వెళ్లలేదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. చివరికి


మిగతా 2వ పేజీలో...


## రేవతి మృతికి అల్లు అర్జునే కారణం

- పోలీసులు విషయం చెప్పినా పట్టించుకోలేదు
- సీఎంకు అర్జున్ క్షమాపణ చెప్పాలి: కోమటిరెడ్డి
- సీఎంపై ఆరోపణలు తగవు: మహేశ్‌గౌడ్
- ప్రాణాల కంటే మీ ప్రతిష్ఠే ముఖ్యమా?: ఆది శ్రీనివాస్
- పేదలపై ఎందుకు ఇంత చిన్నచూపు?: ఎంపీ అనిల్
- ప్రజలకు ఏం చెబుతున్నారన్న ధ్యాసే లేదు: చామల

హైదరాబాద్, : "సినిమాహాల్‌లో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడం బాధాకరం. రేవతి మరణించిన విషయాన్ని పోలీసులు అల్లు అర్జున్‌కు చెప్పినా పట్టించుకోకుండా సినిమా చూశారు. రేవతి మృతికి అల్లు అర్జునే కారణమయ్యారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. ఈ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడితే, ఆ వ్యాఖ్యలను అల్లు అర్జున్ తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే ఆయన సీఎంకు బేషరతుగా


మిగతా 2వ పేజీలో...


# రైతు భరోసా ఎగవేతపై ఎదిరించండి

- పంట పెట్టుబడి కోసం సర్కారును పట్టుబట్టండి
- అన్నదాతలకు కేటీఆర్ బహిరంగ లేఖ
- కృష్ణా జలాల్లో వాటా కోసం
- సీఎం రేవంత్ నోరు విప్పట్లేదని ఫైర్

హైదరాబాద్, 'కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి చూస్తే.. కోతలు, కొర్రీలు పెట్టి రైతు భరోసాను ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్లు అర్థమవుతోంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తామని.. అసెంబ్లీలో ఒక మాట చెప్పి తప్పించుకున్నారు. రైతన్నలారా.. పెట్టుబడి సాయం అందించకుండా రైతు భరోసా ఎగవేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కారును ఎదిరించండి' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణలోని


మిగతా 2వ పేజీలో...







2లో


## వచ్చేనెల దావోస్‌కు రేవంత్

- ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సుకు హాజరు
- భారత్ నుంచి చంద్రబాబు సహా ముగ్గురు సీఎంలు
- నారా లోకేశ్‌తోపాటు పలు రాష్ట్రాల మంత్రులూ హాజరు



# ఘనంగా జ్యోతి విద్యాలయ హై స్కూల్ యాన్వెల్ డే వేడుకలు

## హాజరైన ప్రముఖులు, ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు





**భేల్ /రామచంద్ర పురం :** డైలీ రిపోర్ట్ డిసెంబర్ 22: జ్యోతి అంటే వెలుగు అని, అలాంటి జ్యోతి విద్యాలయ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు అన్నారు.. భేల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయ హై స్కూల్ లో నిర్వహించిన 45 వ యాన్వెల్ డే వేడుకలకు అయన ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడుతు టీచర్లు ఒక గోల్ నిర్ణయించుకొని అ దిశగా కృషి చేస్తున్నారని, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దుతున్నారని కొనియాడారు. దేశం డ యాభేటీస్ వంటి అనేక రోగాలతో చాలా ఇబ్బందులు ఎదురకొంటుంది. దాన్ని ఆదిగమించడానికి శారీరక శ్రమ,తో కూడిన క్రీడలు అవసరమని, అలాంటి క్రీడల్లోను ఇక్కడి విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, యాజమాన్యం, టీచర్లు అందరూ కల్సి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారని, విద్యార్థులు జీవితం లో ఎంతో ఎత్తుకు ఎదగాలని సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్టు స్కూల్ గోడల మద్యే దేశ భవిష్యత్తు ఉందని, దాన్ని నిలబెట్టడానికి కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వాళ్లకు బహుమతులు అందజేశారు. హైడ్రా కమిషనర్ ఏ. వి. రంగనాథ్ మాట్లాడుతు మేము చదువుకునే రోజుల్లో జ్యోతి విద్యాలయ ఒక రోల్ మోడల్ గా ఉండేదని తెలిపారు. విశాలమైన ప్లే గ్రౌండ్ తో భేల్ కాలనీ స్కూల్స్ ఉండేవని తెలిపారు. మునివేసే స్థితిలో ఉన్న ఈ స్కూల్ ను ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరీ పూర్వ విద్యార్థులను, దాతలు కలిసి స్కూల్ పునరుద్ధరణకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. చదువు తో పాటు, విద్యార్థుల్లో ఉన్న టాలెంట్ ను గుర్తించి ప్రోత్సహించినట్లయితే ఎంతో ఎత్తుకు ఎదుగుతారని, మనిషి మనిషి గా నేర్పించాలి. తప్పును తప్పుగా చూపే ధైర్యం టీచర్స్ కు ఉండాలన్నారు. కొన్ని స్కూల్స్ టార్గెట్ గా తయారయ్యాయని, అలాంటి వాటి వలలో పడకూడదని తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచించారు. టీచర్స్ విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్దేశించి, అ దిశగా ప్రోత్సహించాలని, దేశం పట్ల గౌరవం నేర్పాలని కోరారు. ఫ్యూచర్ జెనరేషన్ కోసం, ఎన్విరాన్ మెంట్ కోసం హైడ్రా పనిచేస్తు%శీ%దని తెలిపారు. కొంచెం తగ్గినంత మాత్రానా పూర్తి గా తగ్గామని కాదని, కబ్జాదారులకు చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు.విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ఫాదర్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరీ, ఎస్ వి. డి. ప్రొవిజనల్ సూపెరియార్ సంతురాజా, ఐ ఎస్ అర్ సూపరిండెంట్ పి. మాధురి, బిఆరెస్ నాయకులు ఆదర్స్ రెడ్డి, భేల్ హెచ్. అర్. జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ సూరన్, ఆరవ రామకృష్ణ, పూర్వ విద్యార్థులు పూర్ణిమ రాఘవేందర్ రావు, రామకృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ..

**సంగారెడ్డి అర్బన్ డిసెంబర్ 22(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి పట్టణంలోని ప్రశాంత్ నగర్ కాలనీలో వార్డ్ నెంబర్ 35 సంజీవ్ హనుమాన్ ఆలయంలో హరిహర సన్నిధానం పాండువర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజలు అయ్యప్పకు అభిషేకాలు నిర్వహించారు అయ్యప్ప భక్తి గీతాలు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అయ్యప్ప నమస్కారాలు మరుముగాయి ఈ కార్యక్రమానికి కానీ అయ్యప్ప భక్తులు గురుస్వా ములు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న స్వాములు పాల్గొన్న స్వాములు పండు వర్మ గురుస్వామి. రాజు గురుస్వామి పాండు స్వామిశ్రీ గురు స్వామి. శ్రీ పాండు వర్మ ఆదర్వములో, రాజు స్వామి నారాయణ రెడ్డి స్వామి శ్రీను స్వామి, అమరేందర్ స్వామి, మరియు శానిధనం సభ్యులు ఆదర్వములో జరిగింది.

# అధ్య రెస్టారెంట్ ను ప్రారంభించిన టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి అర్బన్ డిసెంబర్ 22 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి పట్టణం లోని 12 వ వార్డు బైపాస్ రోడ్ లో ఆధ్య రెస్టారెంట్ , ఆద్య బంకెట్ హల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదంలో అశ్లీల నృత్యాలు.. విశృంఖలంగా మారుతున్న పబ్ కల్చర్

దుండిగల్: బాచుపల్లిలో పబ్ కల్చర్ విశృంఖలంగా మారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండానే బార్ అండ్ రెస్టారెంట్ మాటున బాచుపల్లిలో పబ్‌లను తలదన్నే రీతిలో నిర్వాహకులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా డీజే సౌండ్‌లతో, యువతులతో అశ్లీలంగా నృత్యాలు చేయిస్తున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. డీజే సౌండ్‌తో ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్టీసీ కాలనీవాసుల ఫిర్యాదుతో బాచుపల్లి పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు 'ఆహ్లాదం పెగ్ బ్రోబార్ అండ్ రెస్టారెంట్'పై దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా లేజర్ లైట్ వెలుగుల్లో డీజే సౌండ్ హోరు లో పలువురు యువతీయువకులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, అసభ్యకరంగా నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మ్యూజిక్ ఈక్విప్‌మెంట్లను సీజ్ చేసిన పోలీసులు నిర్వాహకులు సూర్యం, రఘుపవన్‌రెడ్డి, రవికుమార్‌ను అరెస్ట్ చేశారు. కాగా, ఇటీవల ఈ రెస్టారెంట్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు.

# అల్లు అర్జున్‌కు అండగా బండి సంజయ్



ఢిల్లీ: తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం.. ఇతరులకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని కామెంట్స్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్.. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌కు బాసటగా నిలిచారు. తాజాగా బండి సంజయ్ మాట్లాడుతూ..'అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం వ్యాఖ్యలున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. సంధ్య థియేటర్ వద్ద ఘటనలో మహిళ మరణాన్ని ప్రతీ ఒక్కరూ ఖండించారు. శ్రీతేజ్ కోలుకోవాలని అందరూ కోరుకోవడంతోపాటు ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు.సమస్య ముగిసిన తరువాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని మరీ.. సినిమా లెవల్‌లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటు. ఎంఐఎంతో కలిసి పక్కా ప్రణాళిక ప్రకారం పవిత్రమైన అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోంది. ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ. గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచింది. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుంది. మీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు చనిపోతుంటే ఏనాడైనా పరామర్శించారా?. హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాముకాటుకు గురై విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఎవరైనా బాధ్యత వహించారా?. మీకో న్యాయం.. ఇతరులకు ఒక న్యాయమా?. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి. లేనిపక్షంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# సినిమాను తలపించిన అసెంబ్లీ సమావేశాలు: పొన్నాల సెటైర్లు



హన్మకొండ: కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన అంటూ సంచలన కామెంట్స్ చేశారు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరితే ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే, అసెంబ్లీ సమావేశాలు సినిమా చూసినట్టు ఉందంటూ సెటైర్లు వేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య ఆదివారం హన్మకొండలో మీడియాతో మాట్లాడుతూ..'అసెంబ్లీ పేరుతో సినిమా చూపెట్టారు.. అందులో హీరో ఎవరో విలన్ ఎవరో ప్రజలు అర్థం చేసుకున్నారు. కాంట్రాక్టర్లు రెండు వందల కోట్ల రూపాయలు ఇవ్వగానే వారు చేసిన తప్పులు మాఫీ అవుతాయా?. అదానీతో రేవంత్‌రెడ్డికి అంతర్గత ఒప్పందం ఉంది. అందుకే రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతికి రేవంత్.. అదానీపై ఫిర్యాదు చేయలేదు. ప్రజలను తప్పు దారిపట్టించేందుకు.. అసెంబ్లీ వేదికగా మోసం చేస్తున్నారు. పబ్లిసిటీ కోసం అదానీ అంశంలో రేవంత్ రెడ్డి ర్యాలీ తీశారు.. కనీసం గవర్నర్‌ను కలిశారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆదాయం మూడున్నర రెట్లు పెరిగింది. నిజ జీవితంలోనూ లోన్ అనేది ఒక భాగం. అప్పులు ఉన్నాయి కాబట్టి సంక్షేమ కార్యక్రమాలు చేయడం లేదు అంటున్నారు.. దేశంలోని ఏ రాష్ట్రంలో ఎక్కడా ఇలా లేదు. లోన్లు పరిమితులకు లోబడే వస్తాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తారా? లేక క్లోజ్ చేస్తారా?. అప్పులు, పెట్టుబడుల గురించి మీకు ఏమాత్రం ఇంగిత జ్ఞానం లేదు. మంత్రులు, ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రజలను తప్పుదారి పట్టించారు.

# మనకు టాలెంట్ ఉంటే ఎలా ఉన్నామన్నది ముఖ్యం కాదు

## తమిళ దర్శకుడు అట్లీపై కామెడియన్ వ్యాఖ్యలు దుమారం

## కామెడియన్‌ను ఏకీపారేస్తున్న నెటిజన్లు

తమిళ దర్శకుడు అట్లీపై బాలీవుడ్ స్టార్ కామెడియన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. తమిళ దర్శకుడు అట్లీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. రాజా రాణి సినిమాతో హిట్ అందుకొని తేరి, మెర్సల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్‌తో జవాన్‌తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అయితే ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం బేబి జాన్. విజయ్ తేరి సినిమాకు రీమేక్‌గా వస్తున్న ఈ సినిమాలో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. కీర్తి సురేష్, వామిక గబ్బి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. కపిల్ శర్మ కామెడీ షోకి హాజరైన ఈ చిత్రబృందానికి ఒక చేదు అనుభవం ఎదురైంది. ఈ షోలో భాగంగా.. కపిల్ శర్మ అట్లీని అడుగుతూ.. "మీరు కథ చెప్పడానికి ఏ స్టార్ హీరో దగ్గరికైన వెళ్లినప్పుడు వాళ్లు అట్లీ ఎక్కడున్నారు అని అడిగారా" అంటూ కపిల్ ప్రశ్నించాడు. అయితే కపిల్ మాటల్లోని ఉద్దేశం అర్థం చేసుకున్న అట్లీ తనదైన శైలీలో గట్టిగా సమాధానమిచ్చాడు. "ఇలాంటి ప్రశ్న నన్ను ఎందుకు అడుగుతున్నారో నాకు అర్థమైంది. ఈ ప్రశ్నకు నా ఆన్సర్ ఒక్కటే. మనకు టాలెంట్ ఉన్నప్పుడు మనం ఎలా ఉన్నాము అనేది పెద్ద విషయం కాదు. నేను ఈ విషయంలో ముందుగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్‌కి ధన్యవాదాలు చెప్పాలి. నా దర్శకత్వంలో వచ్చిన రాజా రాణి సినిమాను నిర్మించింది ఆయనే. అతడు నన్ను నమ్మాడు కాబట్టే ఇలా ఉన్నాను. అయితే రాజా రాణి కథతో మురుగదాస్ దగ్గరికి వెళ్లినప్పుడు అతడు నా కథను మాత్రమే చూశాడు తప్ప నా లుక్ ఎలా ఉంది అనేది చూడలేదు. కాబట్టి.. ప్రపంచం కూడా మన పనినే చూడాలి తప్ప.. మన లుక్‌ని బట్టి మనల్ని అంచనా వేయకూడదు". అంటూ అట్లీ చెప్పుకోచ్చాడు.






# కన్నప్ప ఫస్ట్‌లుక్ రిలీజ్

లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో మోహన్‌లాల్ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మళయాలం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో లాలెట్టన్ (మోహన్ లాల్) కిరాట అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# అగ్రనటుడు ప్రభాస్‌కు షూటింగ్‌లో గాయం

అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు.

# ఆయుధ పూజకు స్టెప్పులేసిన రాజమౌళి

ఆస్కార్ అవార్డు విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి బాజాలు మోగిన విషయం తెలిసిందే. ఆయన చిన్న కుమారుడు మత్తు వదలరా ఫేం శ్రీ సింహా తాజాగా పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటిని శ్రీసింహ వివాహం చేసుకున్నాడు. అయితే వీరి పెళ్లిలో రాజమౌళి దంపతులు అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలోని 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు స్టెప్పులేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పటికే వైరల్‌గా మారింది. అయితే పెళ్లి అనంతరం శ్రీ సింహ బారాత్ జరుగగా.. ఈ వేడుకలో రాజమౌళి మళ్లీ తన డాన్స్‌తో అలరించాడు. ఎన్టీఆర్ నటించిన దేవర సినిమాలోని ఆయుధ పూజ పాటకి కీరవాణి పెద్ద కొడుకు కాలా భైరవతో కలిసి స్టెప్పులేశాడు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.





# అల్లుఅర్జున్ సీఎం అవుతాడు : జోతిష్యుడు వేణు స్వామి

తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడు వార్తల్లో నిలిచే ప్రముఖ జోతిష్యుడు వేణు స్వామి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. జైలుకి వెళ్లిన వాళ్లందరూ సీఎం అవుతున్నారు కాబట్టి అల్లు అర్జున్ కూడా ఫ్యూచర్‌లో సీఎం అవుతాడని తెలిపాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి జైలుకు వెళ్లిన వచ్చిన అనంతరం ఎలా సీఎం అయ్యాడో అలాగే అల్లు అర్జున్ కూడా ముఖ్యమంత్రి అవుతాడని.. జైలుకు వెళ్లిన అనంతరం జగన్ ఎలా కసితో బయటికి వచ్చాడో అంతకంటే 100 100 రేట్ల ఫైర్‌తో అల్లు అర్జున్ బయటికి వచ్చాడు. అతడు ఇప్పుడు పాన్ ఇండియన్ స్టార్ అయ్యాడు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి కూడా అయ్యే ఛాన్స్ ఉంది అంటూ వేణు స్వామి తెలిపాడు.

# సీమ బ్యాక్‌డ్రాప్‌తో నిఖిల్ కొత్త సినిమా

కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్. గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్ట్స్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హెూంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్. మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707